vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను
వార్తపత్రిక
జాతీయ తెలుగు దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే ఛిన్న బాబు  తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 01  సంచిక : 116  బుధవారం , మే 27, 2026 ,  పేజీలు -08  వెల : 2 /-

## శివరాజ్ సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

**ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ**


**వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు**



**న్యూఢిల్లీ,మే 26 :** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నా పన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకా విష్కరణ కార్యక్రమం దేశ రాజధాని మిగతా2లో...

## దేశంలో అసహజ జనాభా మార్పు

**- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు: హోంమంత్రి అమిత్ షా వెల్లడి**



**న్యూఢిల్లీ,మే 26 :** అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా మిగతా2లో...



## ప్రొఫెసర్ నాగేశ్వర్ అంటే నాకిష్టం.. అరెస్ట్ చేయొద్దని చెప్పాను..!

**అమరావతి,మే26 :** ఆంధ్రప్రదేశ్ పోలీసులు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌ను అరెస్టు చేస్తారనే వదంతులకు చెక్ పడింది. నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయొద్దని తానే స్వయంగా పోలీసులకు చెప్పానని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషయంపై మరోసారి స్పందిస్తూ .. 'ఇవాళ కూడా అరెస్ట్ చేసేందుకు పోలీసులు వెళ్తున్నారని తెలిసింది. నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయడం వంటివి వద్దని వారికి చెప్పాను. పాపం ఆయనంటే నాకిష్టం. పొరపాటున అలా అన్నారేమో వదిలేయమని చెప్పా' అని రాజమండ్రి పార్టీ సమావేశంలో పవన్ కల్యాణ్ అన్నారు. మిగతా2లో...

## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

- సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు
- భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం



**హైదరాబాద్,మే 26 :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో మిగతా2లో...



## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

**- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**

**కరీంనగర్,మే 26 :** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా మిగతా2లో...

## వాహనదారులపై మళ్లీ పిడుగు

- సిఎన్‌జి ధరలు పెంచిన కేంద్రం
- వరుసగా నాలుగోసారి పెరిగిన ధరలు




**న్యూఢిల్లీ,మే 26 :** కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచింది. కిలో సీఎన్‌జీపై రూ.2 పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో ఢిల్లీలో సీఎన్‌జీ ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సీఎన్‌జీ ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా.. అనంతరం మిగతా2లో...


2లో

## తెలంగాణలో అవినీతి రాజ్యం

- అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్
- శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్
- సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు సంచలన ఆరోపణలు

## కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

- డికెకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
- సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?



**న్యూఢిల్లీ,మే 26 :** కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్న ట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. సిఎం మార్పు లేదని బయటకు చెబుతున్నా, డికె శివకుమార్‌కు పగ్గాలు అందించేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మిగతా2లో...

## అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

**అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి**

**సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు**


2లో

## మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

**నగరంలో మంచినీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం**

**తెలంగాణ బిజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపణ**


2లో

## మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

- సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం
- సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క


2లో

# ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా–శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాల న్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు.

మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్టానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్టానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు.

దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్టానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు.

అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్లు చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరిగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు.

# అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

**హైదరాబాద్,మే 26 :** భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్‌ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఏఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ ప్రక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ ప్రక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

**హైదరాబాద్,మే 26 :** కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని విశ్వనగరంగా బీజేపీ మాత్రమే మార్చగలదని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతి రహితమైన పరిపాలనను బీజేపీ మాత్రమే అందిస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు.

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం



**హైదరాబాద్,మే 26 :** మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

# శివరాజ్ సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

# దేశంలో అసహజ జనాభా మార్పు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్యం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ అంటే నాకిష్టం.. అరెస్ట్ చేయొద్దని చెప్పాను..!

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌కు ఊరట లభించింది. జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, నాదేండ్ల మనోహర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆయనను అరెస్ట్ చేస్తారనే వార్తలన్నీ అవాస్తమేనని తేలింది. నాగేశ్వర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్ అరెస్ట్ వద్దని పోలీసులకు చెప్పారు.

# వాహనదారులపై మళ్లీ పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సీఎన్‌జీ ధరలు పెరిగినట్లయ్యింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదేపదే ప్రకటించిన కేంద్రం.. ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం నాడు పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

# నేడు ఢిల్లీకి తమిళనాడు సిఎం విజయ్

- ప్రధాని మోడీతో భేటీకి అవకాశం



**చెన్నై,మే 26 :** తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బుధవారం ఢిల్లీ పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలిసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. బుధవారం ఉదయం సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సహా విజయ్ ఢిల్లీకి చేరుకోనున్నారు. అలాగే ఈ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఆయన కలవనున్నారు. విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక ఇదే తొలి పర్యటన కావడం గమనార్హం.

# తెలంగాణలో అవినీతి రాజ్యం

**హైదరాబాద్,మే 26 :** తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూములు ఆక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు ఆక్రమణలు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో – సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

# బాల్య వివాహం బతుకు ఆగం



**మెట్టుపల్లి:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో మహిళ వారోత్సవంలో భాగంగా ఈరోజు మెట్టుపల్లి ప్రాజెక్టు కోరుట్ల మండలం కల్లూరు ఏరియా ఆవరణలో . మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి ఐసిడిఎస్ సీడీపీఓ మనెమ్మ,జిల్లా బాలల పరి రక్షణ విభాగ నుండి ఆరుట్ల రజిత గ్రామ ప్రజలకు మరియు గ్రామ పెద్దలకి మరియు కుశోరి బాలికలకు పిల్లలకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి. 21 సంవత్సరంలోపు అబ్బాయికి. వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని .అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని .అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరియు బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098.పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సీడీపీఓ మనెమ్మ మరియు సూపెర్వైర్ మాడమ్స్ సఖి లావణ్య మేడం హబూ నుండి హేమ మేడం మరియు అవుట్ రీచ్ వర్కర్ శేఖర్ మరియు అంగన్వాడీ టీచర్స్ మరియు అయ్యాలు పట్టణ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# బంగారిగడ్డ అంగన్వాడి సెంటర్ లో బాల్య వివాహాలు నిర్మూలన కార్యక్రమం

**చౌటుప్పల్, మే 25,(వార్త పత్రిక);**తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ నెల 25 నుండి 30 తేదీ వరకు నిర్వహించబడుతున్న మహిళా వారోత్సవాలు లో భాగంగా చౌటుప్పల్ బంగారుగడ్డ అంగన్వాడి సెంటర్ లో బాల్య వివాహాలు నిర్మూలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ బాల్య వివాహాల - బతుకు ఆగం బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్ధాలు, చట్టపరమైన చర్యలు కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తూ ఆడ మగ పిల్లలకు సమానంగా అవకాశాలు కల్పించాలని తెలిపినారు. ఉమెన్ సేఫ్టీ కౌన్సిలర్ శ్రీవాణి మేడం మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య వచ్చే తగువులు పెద్దవి కాకుండా కౌన్సిలింగ్ ద్వారా పరీక్షించే విధంగా చట్టం అవకాశం కల్పిస్తుందని తెలిపారు ఎస్సై అజయ్ భార్గవ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా పిల్లలను చదువుల పై దృష్టి పెట్టే విధంగా



చేయాలని, యువతకు డ్రైవింగ్, మాదకిద్రవ్యాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు శ్రీనివాస్చార్యులు, ఖాజీ ఖమ్రుద్దీన్,



పాస్టర్ శతజ్ఞ షీ టీం రవీందర్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి మేడం, స్కోప్ ఎన్జీవో బి నరసింహ రాజు, అంగన్వాడి టీచర్స్ మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు

# పొడి దుక్కుల్లో పత్తి విత్తొద్దు...పంట వ్యర్థాలను తగలబెట్టొద్దు:ఇల్లందు సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లాల్ చంద్

**-కనీసం 60-70 మి.మీ వర్షపాతం నమోదైన తర్వాతే పత్తి సాగు చేపట్టాలి**

**-పంట అవశేషాలను భూమిలోనే కలియదున్నితేనే సేంద్రియ కర్బనం పెంపు**

**-50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు...సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**-ముత్యాలంపాడు రైతువేదిక అవగాహన సదస్సుకు పోటెత్తిన రైతాంగం..అధికారుల సూచనలపై హర్షం**

**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 26(ప్రతినిధి: బోడ.శ్రీకాంత్) :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభ సూచనలు మరియు కత్తెర కార్తె తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో రైతులు తొందరపడి పత్తి పంటను పొడి దుక్కుల్లో విత్తవద్దని ఇల్లందు సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లాల్ చంద్ శాస్త్రీయంగా విశ్లేషించారు. దేవిధంగా,పొలాల్లో మిగిలిపోయే పంట అవశేషాలను( వ్యర్థాలను)తగులబెట్టడం వల్ల భూసారం శాశ్వతంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని ఆధునిక'రైతువేదిక'భవనంలో రైతులకు నిర్వహించిన మండల స్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సదస్సుకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.సదస్సులో ఏడీఏ జి.లాల్ చంద్ మాట్లాడుతూ..టేకులపల్లి మరియు పరిసర ప్రాంతాలలో ప్రస్తుతం గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని,ఇప్పటివరకు భూమి చల్లబడేలా తగినంత వర్షపాతం నమోదు కాలేదని స్పష్టం చేశారు.ఇటువంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో లాభాల కోసం తొందరపడి పొడి దుక్కుల్లో పత్తి విత్తనాలు వేస్తే మొలక శాతం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు."ఒకవేళ భూమిలోని అరకొర తేమకు విత్తనం మొలకెత్తినప్పటికీ,ఎండల తీవ్రతకు ఆ మొక్కల ఎదుగుదల ప్రారంభ దశలోనే మందగిస్తుంది.ఆ తర్వాత క్రమంగా మొక్కలు ఎండిపోయి చనిపోయే ప్రమాదం ఉంది.దీనివల్ల రైతులు విత్తనాల కోసం



పెట్టిన భారీ పెట్టుబడి పూర్తిగా వృధా అవుతుంది.మళ్లీ విత్తనాలు కొనుగోలు చేసి నాటాల్సి రావడం వల్ల రైతాంగంపై అదనపు ఆర్థిక భారం పడుతుంది"అని ఆయన వివరించారు.రైతులు పత్తి విత్తనాలు వేసే కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకోవడమే ఉత్తమమని ఏడీఏ సూచించారు.వాతావరణ శాఖ నివేదికల ప్రకారం స్థిరమైన,సమృద్ధిగా వర్షాలు కురిసిన తర్వాతే ఖరీఫ్ సాగు రంగంలోకి దిగాలన్నారు.కనీసం 60 నుండి 70 మి.మీ వర్షపాతం నమోదై,భూమి లోపలి పొరల వరకు తగినంత తేమ ఏర్పడిన తర్వాతే పత్తి విత్తడం వల్ల 95 శాతానికి పైగా మొలక శాతం సాధించవచ్చని రైతులకు శాస్త్రీయంగా వివరించారు.పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే మొద్దులు,చెత్తాచెదారం మరియు ఇతర అవశేషాలను తగులబెట్టే అలవాటును రైతులు తక్షణమే మానుకోవాలని లాల్ చంద్ పిలుపునిచ్చారు.వ్యర్థాలను కాల్చడం వల్ల భూమి పైపొరల్లో ఉండే కెప్టెన్ పురుగులు,వానపాములు మరియు రైతుకు మేలు చేసే కోట్లాది సూక్ష్మజీవులు మంటల్లో కాలి బూడిదవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల కాలక్రమేణా భూమి నిస్సారంగా మారి,చవిటి నేలలుగా మారే ప్రమాదం ఉందన్నారు.వ్యర్థాలను కాల్చడానికి బదులుగా,రోటవేటర్ లేదా ట్రాక్టర్ సహాయంతో పొలంలోనే కలియదున్నాలని కోరారు.ఇవి కొద్దిరోజుల్లోనే కుళ్ళిపోయి భూమికి మేలు చేసే సేంద్రియ కర్బనంగా మారుతాయని,తద్వారా రాబోయే పంటల్లో నాణ్యమైన దిగుబడి వస్తుందని తెలిపారు.భూసారాన్ని సహజసిద్ధంగా పెంచుకోవడానికి ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను రైతులు ఉపయోగించుకోవాలని ఏడీఏ కోరారు.ప్రస్తుత తొలకరి వాతావరణంలో 50 శాతం రాయితీపై వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న జీలుగా,జనుము వంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సేకరించాలన్నారు.వీటిని తమ భూముల్లో చల్లుకుని,ఒక 40 రోజుల పాటు పెరిగిన తర్వాత పూత దశకు రాకముందే భూమిలోనే కలియదున్ని నీరు పెట్టాలని సూచించారు.ఇలా చేయడం వల్ల నేలలో నత్రజని,సేంద్రియ కర్బన శాతం పెరిగి రసాయన ఎరువుల(యూరియా,డీఏపీ)వినియోగం మరియు వాటిపై పెట్టే ఖర్చు 30 శాతం వరకు తగ్గుతుందని గణాంకాలతో సహా నిరూపించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి(ఏవో)ఎన్.అన్నపూర్ణ మాట్లాడుతూ..మండలంలోని రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు మరియు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచామని,రైతులు నకిలీ విత్తనాలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి రశీదులు భద్రపరుచుకోవాలని కోరారు.అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈఓ)శ్రావణి,విశాలలు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన విత్తన శుద్ధి ప్రక్రియలను రైతులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు.ఈ అవగాహన సదస్సుకు మండల పరిధిలోని ముత్యాలంపాడు,టేకులపల్లితో పాటు పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గత కొద్దిరోజులుగా పత్తి విత్తనాలు ఎప్పుడు వేయాలనే అయోమయంలో ఉన్న తమకు,ఏడీఏ లాల్ చంద్ ఇచ్చిన శాస్త్రీయ వివరణ ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.సదస్సులో పాల్గొన్న పలువురు ప్రగతిశీల రైతులు మాట్లాడుతూ.."పొడి దుక్కుల్లో విత్తనాలు వేసి గతంలో నష్టపోయామని,ఈసారి అధికారుల సూచనల ప్రకారం 60-70 మి.మీ వర్షం పడేవరకు పత్తి విత్తే ప్రసక్తే లేదు"అని స్పష్టం చేశారు.అలాగే పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల జరిగే నష్టాలను తాము పూర్తిగా గ్రహించామని,ఇకపై పొలాల్లో మంటలు పెట్టకుండా,పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసి భూసారాన్ని కాపాడుకుంటామని సదస్సు వేదికగా రైతులు ఒక తీర్మానానికి రావడం విశేషం.ఇంతటి విలువైన సమాచారాన్ని సమయానికి అందించిన వ్యవసాయ అధికారులకు టేకులపల్లి మండల రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

# రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**- ప్రైవేట్ పాఠశాలలలో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలి**



**చౌటుప్పల్, మే 26,(వార్త పత్రిక);**జిల్లా విద్యాధికారి కనుసైగల్లో పర్మిషన్ లేని పాఠశాలలు ఎన్నో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ మేరకు ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఏంఈఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయి. పాఠశాలలు ఇంటర్నేషనల్ సీబీఎస్సీ ఐసీఎస్సీ రకాల పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి మరియు పేద కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యాసంస్థ ఫీజు వివరాలను పారదర్శకంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని. వారు అన్నారు అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలని జిల్లా విద్యాధికారి కొనసాగిగారిలో పర్మిషన్ లేని పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు వివరిస్తున్న తీరు సరికాదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్సం సృజన,మణికంఠ ,శీను, తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 28వ తేదీన గ్రామ గ్రామాన జయంతి ని ఘనంగా నిర్వహించాలి

**- టిడిపి నేతలకు దేవా నాయక్ విజ్ఞప్తి**



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**ములుగు జిల్లాలో ఈ నెల 28న చీ= జయంతిని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని టీ డీ పీ ములుగు జిల్లా నాయకులు దేవా నాయక్ టిడిపి నేతలకు అభిమానులకు విజ్ఞప్తి చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 9నెలల కాలంలోనే పార్టీని స్థాపించి అధికారం చేపట్టిన నాయకులు మాన్య శ్రీఎన్టీఆర్ అని దేవా నాయక్ కొనియాడారు ఎన్టీఆర్ ఎంతోమంది ఎస్సీ ఎస్టీ బీసీలను అక్కున చేర్చుకుని గొప్ప నాయ కులుగా తీర్చి దిద్దిన ఘనత ఎన్టీఆర్దేనని దేవా నాయక్ తెలిపారు అటువంటి మాహా నాయకునికి ఘన ్ఎన నివాళులు అర్పించడం మన బాధ్యత అని ఎన్టీఆర్ అభిమానులను దేవా నాయక్ కోరారు

# కిశోర బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్,పోషకాహారంపై అవగాహన సదస్సు

**-ముఖ్య అతిథిగా హాజరైన టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్**

**-ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 డేస్ ప్రోగ్రామ్లో భాగమే ఈ కార్యక్రమం**

**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 26(ప్రతినిధి:బోడ.శ్రీకాంత్) :**గ్రామీణ ప్రాంతాల్లోని కిశోర బాలికల భవిష్యత్తు,వారి సంపూర్ణ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ అన్నారు.మంగళవారం టేకులపల్లి సెక్టార్ పరిధిలోని టేకులపల్లి-2 అంగన్వాడీ కేంద్రంలో 'ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 డేస్ ప్రోగ్రామ్'ను ఘనంగా నిర్వహించారు.ఐసీడీఎస్ సీడీపీఓ కేఎం.తార,సెక్టార్



సూపర్వైజర్ కె.అనురాధల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సుకు సర్పంచ్ బోడ బాలు నాయక్,వార్డు సభ్యురాలు ఉష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..మారుతున్న కాలంలో బాలికలు అన్ని రంగాల్లో రాణించాలంటే ముందుగా శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలన్నారు.ఈ క్రమంలోనే ఆర్బీఎస్కే హెల్త్ టీమ్ ప్రతినిధి గోపీలాల్ కిశోర బాలికలకు ప్రాణాంతక గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను అడ్డుకునే హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యతను వివరించారు.అలాగే గ్రామీణ బాలికల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత(ఎనీమియా)నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు.ఈ సదస్సులో సీడీపీఓ తార,సూపర్వైజర్ అనురాధలు మాట్లాడుతూ...బాలికలు ఖరీదైన ఆహారం కాకుండా,స్థానికంగా తక్కువ ఖర్చుతో లభించే ఆకుకూరలు,కాయగూరలు,పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఎక్కువ పోషక విలువలు పొందవచ్చని సూచించారు.సమాజంలో ఇంకా వేధిస్తున్న బాల్య వివాహాల దురాచారం వంటి సామాజిక అరిష్టాలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని,చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

# తాడ్వాయి సింగిల్ విండో ( రైతు సహకార సొసైటీ చైర్మన్ ఆదివాసీ మహిళకే ఇవ్వాలి

**- సమ్మక్క పూజారి సిద్దబోయిన లక్ష్మన్ రావు డిమాండ్**



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**తాడ్వాయి మండలం ప్రాథమిక రైతు సహకార సొసైటీ చైర్మన్ మొత్తం డైరెక్టర్ లు ఆదివాసీ మహిళలకే ఇవ్వాలి అని మేడారం సమ్మక్క పూజారి, ఆదివాసీ జాతీయ నాయకుడు సిద్దబోయిన లక్ష్మన్ రావు డిమాండ్ చేశారు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఉండే మండలంలో ఆదివాసీ జనాభా 70 శాతం ఉన్నారు అని అందులో మహిళలకు అవకాశం ఇవ్వాలి అని మేడారం ప్రాంతంలో పంటలు ఎక్కువ పండుతున్నాయి అని వ్యవసాయం గురించి తెలియని దొంగలకు పదవులు ఇస్తే పంట రుణాలు ఇవ్వరు అని యూరియా బస్తాలు వేరే రాష్ట్రాలకు అమ్ముకొని మండలం రైతులకు అన్యాయం చేస్తారు అని అప్పుడు ఎన్నికలలో ప్రభావితం చేస్తారు అని అన్నారు

# భూములకు రక్షణ కల్పించే వరకు ఉద్యమిస్తాం

- వచ్చే నెలలో పాద యాత్ర.
- శాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం.
- గోదావరి ముంపు బాధితులను ఆదుకోవాలి.
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు.

**ఏటూరునాగారం,మే 26(వార్త పత్రిక) :**భూములకు రక్షణ కల్పించేంత వరకు ఉద్యమిస్తామని, శాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటూరునాగారం మండల ంలోని ముళ్లకట్ట నుంచి రామన్నగూడెం వరకు ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే వ్యవసాయ భూములు గోదావరి నీటి గర్భంలో కలిసిపోతుందన్నారు. ప్రతి వర్షాకాలంలో నీటి వరద వల్ల వేలాది మంది రైతులు వ్యవసాయాన్ని కోల్పోవడంతోపాటు వారి విలువైన భూములు నీటిలో కలిసిపోవడం జరుగుతు ఒదన్నారు. గోదావరి వరదకు ప్రతి ఏటా మట్టి ఒర్లిపోయి



వ్యవసాయ బోర్లు సైతం కాలగర్భంలో కలిసిపోవడం బాదాకరం అన్నారు. పాద యాత్ర చేపడుతాం.గోదావరి నది ప్రహావానికి ఒర్లిపోతున్న వ్యవసాయ భూముల రక్షణ కోసం ముల్ల కట్ట నుంచి రామన్నగూడెం వరకు పాద యాత్ర చేపడుతామని లక్ష్మీనర్సింహరావు అన్నారు. భూముల రక్షణ కోసం కాంక్రీట్ వాల్ నిర్మించాలని రైతులతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఏటూరునాగారం నుంచి హైదరాబాద్ వరకు కూడా పాదయాత్ర చేసేందుకు వెనుకాడబోమన్నారు. జూన్ మాసంలో అనేక ఉద్యమాలకు కార్యచరణ చేపడుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వరదకు కోల్పోత్తున్న భూములకు రక్షణ కల్పించాలని, లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యమాలతోనే సమాధానం చెబుతామన్నారు. రైతుల కష్టాలు రైతు బిడ్డగా నాకు తెలుసునని, వేలాది ఎకరాలు భూమి గోదావరిలో కలిసిపోతున్నా ఇరిగేషన్‌శాఖ, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అసవరం అయితే మంత్రి సీతక్కను కలిసి సమస్యను వివరించుతా మన్నారు. రైతుల కోసం ఎలాంటి బేషాజాలకు పోయేది లేదని, సమస్య పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతులు ఎగ్గడి కోటయ్య, సాయిని మహేష్, అల్లి చిట్టి, బీఆర్ఎస్ నాయకులు వలిబాబా, యలవర్తి శ్రీనివాస్, కావిరి చిన్ని కృష్ణ, తాడూరి రఘు, తాటి కృష్ణ, కూనూరు అశోక్, దడిగల సమ్మయ్య, తుమ్మ మల్లారెడ్డి, గడదాసు సునీల్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద లైసెన్స్ సర్వేయర్ల 'మహాధర్నా

- భూభారతి' కింద స్పష్టమైన పని విధానం ప్రకటించాలి
- తహసీల్దార్ కార్యాలయాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్
- రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సర్వేయర్లు. దద్దరిల్లిన ధర్నాచౌక్




**చండూరు, వార్త పత్రిక మే 26 :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైసెన్స్ సర్వేయర్లు గళమెత్తారు. తెలంగాణ లైసెన్స్ సర్వేయర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన 'చలో హైదరాబాద్' మహాధర్నా ఉధృతంగా సాగింది. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సర్వేయర్ల నినాదాలతో ధర్నాచౌక్ పరిసరాలు దద్దరిల్లాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ.. కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన 'భూభారతి' చట్టం కింద లైసెన్స్ సర్వేయర్లకు స్పష్టమైన వర్క్ అలోట్మెంట్ పాలసీ (పనుల కేటాయింపు విధానం)ని ప్రభుత్వం వెంటనే రూపొందించాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లో తమకు సముచిత స్థానం కల్పించాలని, విధి నిర్వహణకు అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. ఉద్యోగ విధుల కేటాయింపుతో పాటు జీతాలు, భత్యాల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు.

**- ఒకే వేదికపైకి సర్వేయర్లు..**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్వేయర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ నిరసన సభ పూర్తిగా విజయవంతమైందని అసోసియేషన్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సర్వేయర్ల ఆవేదనను, ఆకాంక్షలను ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్లామని, దీనిపై సర్కారు నుంచి త్వరలోనే అధికారిక స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు మంద గోవర్ధన్, ఉపాధ్యక్షులు మొగుదాల రాంప్రసాద్, భూతరాజు మురళి, సర్వేయర్లు భూతరాజు మహేష్, మధుసూదన్ రెడ్డి, పెద్దలు,చందర్ నాయక్, ప్రశాంత్, సంపత్ తో
పాటు వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ పెద్దలు, హక్కుల నాయకులు, సర్వేయర్లు పెద్ద
సంఖ్యలో పాల్గొన్నారు.

# జూన్ 3న కోహెడలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు**



**వార్త పత్రిక షాద్ నగర్ మే 26:** మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీలతో కలిసి కోహెడలో జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమమునకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిబట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధి కోహెడ రెవిన్యూ సర్వే నంబర్ 167/1లో కోహెడ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు జూన్ నెల 3న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 239 ఎకరాలు కేటాయించిన నేపథ్యంలో 167/1లో సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ 239 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమును నిర్మించడం జరుగుతుందని , తెలంగాణకు మణిహారంలగా కోహెడ మార్కెట్ ఉంటుందని తెలిపారు. జూన్ 3న శంకుస్థాపన కార్యక్రమమును ముఖ్యమంత్రి చేతులమీదుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అందరికీ నాయ్యం చేయడం జరుగుతుందని అన్నారు. మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమమునకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం అందించి విజయవంతం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా.

# ధాన్యం తరలించేందుకు అవస్థలు పడుతున్న రైతులు

**- కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం విఫలం.**
**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి నరసింహారావు.**



**ఏటూరునాగారం,మే 26(వార్త పత్రిక) :** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని లారీలు లేక బస్తాలు తరలించలేక రైతులు నానా తండాల పడుతున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం పండించిన రైతులకు బస్తాలను ఇవ్వకుండా పడిగాపుల పడేవిధంగా హరిగోశ పుచ్చుకున్నారు. లారీలు లేక బస్తాలను కొనుగోలు కేంద్రం వద్దనే కాపలా కాస్తూ కాపాడుకోవాల్సి వచ్చింది. లారీలకు 4, 5 వేలు ఎక్కువ ఇస్తేనే నేను వస్తాయని యజమానులు చెప్పడం దానికి ప్రభుత్వం వత్తాసు బాధాకరం, అనేక కష్టాలను ఓర్చి ధాన్యం విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు లేక రైతులు ఎండలో ఎండకు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంత్రులు రైతుల పట్ల వివక్ష చూపుతున్నారు. ఈ కార్యక్రమం లో ఎగ్గడి కోటయ్య, సాయిని మహేష్, అల్లి చిట్టి లతో పాటు టిఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, గడదాసు సునీల్ కుమార్, ఎం డి వాలీబాబా,చిట్టిమల్ల సమ్మయ్య, తాడూరు రఘు, యలవర్తి శ్రీనివాసరావు, కావేరి చిన్నికృష్ణ, దడిగల సమ్మయ్య, ఉప సర్పంచ్ ఎల్లయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వార్డు సభ్యులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించిన కాలిక మాత తొలి వార్షికోత్సవం



**వార్త ప్రతిక :-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం మున్సిపాలిటీ పరిధి దేశ్యా తండాలో కాలిక మాత తొలి వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయి భక్తుల రాకపోకలతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా కాలిక మాత ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారిని అద్భుతంగా తీర్చిదిద్దారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులను ఆధ్యాత్మిక పరవశానికి గురి చేశాయి. అమ్మవారి కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఐశ్వర్యం. వెల్లివిరియాలని. గ్రామస్తులు ప్రార్థించారు. కాలిక మాత తొలి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల సేవలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా మరింత ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దేశ తండాలో జరిగిన ఈ వేడుక స్థానికంగా
ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఆశా దీపానికి అండగా సమ్మి గౌడ్, యాసాని బాలారెడ్డి

**- సేవా స్ఫూర్తికి సలాం.స్వరూప కుటుంబానికి భరోసా ఇచ్చిన ఫౌండేషన్ అధినేత**



**వార్త ప్రతిక :-కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త స్వరూపను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్వరూప భర్త నాగెల్లి వెంకన్న, పిల్లలు వంశితేజ, ఇంద్రతేజ, కుటుంబ సభ్యులు నాగెల్లి జనార్ధన్ -- రమలను కలిసి ఓదార్పు పలికిన సమ్మి గౌడ్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం అంటూ భరోసా ఇచ్చారు. ఆయన చూపిన మానవత్వానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎండనకా, వాననకా సేవలు అందించే ఆశా వర్కర్లు నిజమైన ఆరోగ్య యోధులు. ప్రతి ఇంటి ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులకు అంకితభావంతో సేవలందించే స్వరూపలాంటి కార్యకర్తలు సమాజానికి ఆదర్శం. ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాను. అన్నారు. సామాజిక సేవలను తన బాధ్యతగా భావిస్తున్న సమ్మి గౌడ్ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. అవసర సమయంలో ప్రజలకు తోడుగా నిలుస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. ఆశ కార్యకర్త స్వరూప చేసిన సేవలను గ్రామస్తులు గుర్తు చేసుకుంటూ, ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆమె పాత్ర చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రజాసమస్యలపై,,ఎస్సైజగదీష్ ప్రత్యేకదృష్టి,,!!

- యువకులఆరోగ్యంఆగంచేస్తు న్న గుడంబాపై కొరడా,,,
- దాన్యంబస్తాల తరలింపుకు లారీలను పంపించెచర్యలు,,
- గ్రామాలలొ పర్యటిస్తూ, ప్రజల బాగులపై ఆరా,,,,
- మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని యువతకుసూచన
- సైబర్ నేరాల అదుపుకు ప్రజలకు అవగాహన,,



**ములుగు జిల్లా క్రైం వార్తపత్రిక మే 26 :** ప్రజాసమస్యలపై తాడ్వాయి ఎస్సై జగదీష్ ప్రత్యేకదృష్టి పెట్టారు జిల్లా ఉన్నతాదికారుల ఆదేశాలు,,పస్రా సి ఐ దయాక ర్ సూచనలతొ తనదైనశైలిలొ చొరవచూపుతున్నారు,మండ లంలొని కాటాపురంఏరియలొపర్యటిస్తున్నారు ప్రతీరోజుఏదోక గ్రామం సందర్శిస్తు ప్రజలను కలుస్తున్నారు మొదటగ గ్రామాలలొని దాన్యంకేంద్రాలలొ లారీలు రాక బస్తాలు మార్కెట్ కు తరలించలేదు, ఈవిషయంను రైతులద్వార తెలుసుకున్నారు లారీలయజ మానులకు మాట్లాడి సేద్యమైనంద వరకు లారీలను కేంద్రాలకు పంపించి రైతులకు
కొంచెం ఊరటలభించె విధంగ చేశారు ఇదిలా ఉండగామరొమహ్మారీ గుడంబాకు యువత బానిస అవుతున్నట్లుతెల్సుకొని గ్రామాలకు గుడంబా నిర్మూ లకు చర్యలు చేపట్టారు గ్రామ లలొ ప్రజలు యువకులకు అవగాహన కల్పించారు దానివలన ఆరోగ్యం పాడైమృతిచె దినసంఘటనలను తెలిపె ను తల్లిదండ్రులకు కడుపుకొ తమిగల్చవద్దని సూచించెను చదువుకునె యువతీ,యువ కులు డ్రగ్స్ బానీసై ఆరోగ్యాల ను ఆగంచేసుకోవద్దన్నారు మీదృష్టిని చదువువైపున మళ్లీస్తె బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు,,తల్లిదండ్రు లు మీపై ఎన్నొ ఆశలు పెట్టుకొని ఉన్నారు,బాగాచదువుకుని గ్రామాలకు ఆదర్సంగా నిలవాలని ఆకాంక్షించారు కాటాపురం మండలంలోనె పెద్దదిగా ఉంది ప్రజలకు అవగాహన కల్పించారు సర్పంచు దిడ్డిమొహన్ రావు మాట్లాడు తు ప్రజలకోసం వారి ఆరోగ్యం యువత మంచిమార్గంలొ నడిసి తనభవిష్యత్తుకుబంగారుబాటలు వేసుకోవాలన్నారుప్రతీగ్రామంలొ కూడప్రజలకు అవేర్నెన్స్ తీసుకొచ్చెవిధంగ అవగాహన సదస్సులు నిర్వహిస్తు ప్రజల్లొ అభినందనలు వెలువెత్తు తున్నాలు,

# ఐ టి డి ఏ లొ అర్జీలు అమలయేనా,,,?!!

- పీ ఓ సారు పై గిరిజనులు ఎన్నొ ఆశలు పెట్టుకునె,,,
- ఆయశాఖల తీరుమారేనా ? వాల్లను పీ ఒ దారిలొ పెట్టెనా
- కొత్తసీసాలొ పాతసింతకాయ పచ్చడి వలెనేనా?
- పీ ఒ చర్యలు చేపట్టి తరచు మీటింగులు పెట్టి గ్రామాలను సందర్శించితె,,,
- అభివృద్దికి బాటలు పడుతాయి అంటున్న ఆదివాసి సంఘాలు,,,



**ములుగు జిల్లా క్రైం వార్తపత్రిక మే 26 :** ఐ టి డి ఏ లొ అర్జిలు అమలయెనా,,,? అనేది సందిగ్దంగ మారింది ప్రాజెక్టు అధికారి ఐ ఎ ఎస్ వచ్చారు, ఏపీ ఒ కూడ కొత్తసారొచ్చారు, ఇకపైనా అధికారులు తీరుమారితె గిరిజనుల అభివృద్దుకి పి ఒ బాటలు వేస్తారని ఆదివాసీలు ఎన్నొ ఆశలతో ఎదురుచుస్తు న్నారు,,గిరిజనుల అభివృద్ది కోసం ప్రణాళికలు రూపొందించితె ఆయాశాఖల అధికారు లుతొ తరచు సమావేశాలు నిర్వహిస్తె పనులు గాడిలొ పడతాయని టాక్ జరుగుతుంది, అదేనిజమైతె గిరిజను ల ఆశలు నెరవేరుతాయి గిరిజనులు గ్రీవెన్స్ లొ పెట్టుకున్న అర్జీలు అమలు అయెనా,,?అనె సందేహాలు వస్తున్నాయిలిఐ టి డి ఏకు రావాలంటెనె గిరిజనులు చిరాకు,,,!! ఇదివరకు ఏ సమస్యకైన పరిస్కారం అవుతుందనె నమ్మకంతొ గిరిజనూలు ఐటిడి ఏ కు వచ్చెది కాని ఈ 10 ఏండ్లుగ ఇక్కడికి రావాలంటెనె చిరాకు అంటున్నారు పోతె ఆఫీసులొ ఉన్న అధికారులు మనం ఇచ్చిన దరఖాస్తును చెత్తబుట్టలొ పడేసిచేతులు దులుపుకుంటున్నరు, అక్కడికి రావడంలేదు గ్రామంలొ వడ్డికి తీసుకుని కావలసినవి కొనుక్కుని పంటలు పండగా నె అప్పు ఇస్తున్నమని తెలుపుతున్నారు ఐటిడిఏ కు వస్తె సమయం,వృథారోజంత పనులుపోయె సమస్యపరిస్క రించడంలేదు,అభివృద్దిఅంటె ఏమిటొ దూరంగా మారింది ఐటిడి ఏ ను గిరిజనులు మర చిపోయొవిధంగా చేశారు

# పెద్దపుర్ల గ్రామంలోని, ఘనంగా జరుపుకున్న పోలమ్మ జాతర



**వార్త పత్రిక, 26/5/2026/ నారాయణపేట :** జిల్లా ఉట్కూరు మండలంలోని పెద్దపుర్ల గ్రామంలో పోలమ్మ జాతర ఘనంగా జరుపుకున్న పెద్దపుర్ల గ్రామస్తులు, భక్తులు మాట్లాడుతూ ఈ సంవత్సరము పంటలు బాగా పండాలని వర్షాలు బాగా పడాలని రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ఆ తల్లి కాపాడాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# వాటర్ డిపార్ట్మెంట్ డీజీఎం జోహార్ అలీ నీ కలసిన మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి గండిపేట్ వార్తాపత్రిక:** బండ్లగూడ జాగిర్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ వాటర్ డిపార్ట్మెంట్ కు చెందిన డీజీఎం జోహార్ అలీ ని, మాజీ మేయర్ మహేందర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ పాపయ్య యాదవ్ , జనాబ్ మస్తాన్ అలీ, జనాబ్ రహ్మాన్ షరీఫ్, మరియు శ్రీ నవాజ్ హుస్సేన్ సమక్షంలో కలిసి, ప్రత్యామ్నాయ రోజులలో తాగునీటి సరఫరా, తక్కువ నీటి ఒత్తిడి, పాత నీటి పైపుల స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేయడం మరియు ఇతర నీటి సంబంధిత సమస్యల గురించి చర్చించినారు, పై సమస్యలను అత్యంత త్వరలో పరిష్కరిస్తామని డీజీఎం హామీ ఇచ్చారు. రాబోయే ఈద్-ఉల్-అధా పండుగ సందర్భంగా నివాసితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అదనపు తాగునీటి సరఫరా కల్పించవలసిందిగా కూడా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

## అర్హులైన జర్నలిస్ట్ లందరికీ అక్రిడిటేషన్ కార్డ్ లు.
### మహబూబాబాద్ జిల్లా లో ప్రారంభించిన కలెక్టర్ స్నేహశబరీష్



**వార్త ప్రతిక :-మహబూబాబాద్ :**నిబంధనల మేరకు అర్హులైన జర్నలిస్ట్ లందరికీ అక్రిడిటేషన్ కార్డ్ లను అందజేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని మహబూబాబాద్ జిల్లాకలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ స్నేహశబరీష్.అన్నారు.మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు తొలి అక్రిడిటేషన్ కార్డ్ ను అందజేసి కలెక్టర్ స్నేహశబరీష్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంబించారు. అనంతరం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు నవాబ్, బిక్షంగౌడ్, గాడిపల్లి శ్రీహరి, అయోధ్యరామయ్య, రంగాచౌదరి లకు జిల్లాకలెక్టర్ స్నేహశబరీష్ స్వయంగా కార్డ్ లను అందజేసారు. అనంతరం జర్నలిస్ట్ ల సమస్యలు, జిల్లా లోని పలు అంశాలపై కొంతసేపు చర్చించారు. జర్నలిస్టు లకు అక్రిడిటేషన్ కార్డ్ ల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ చూపిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ.. కార్యక్రమంలో డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## వడగాల్పులతో అప్రమత్తంగా ఉండాలి
### సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత



**వార్త ప్రతిక :-కేసముద్రం :**రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో కేసముద్రం మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమ్మి గౌడ్ సూచించారు. మంగళవారం కేసముద్రం మున్సిపల్ లో నిర్వహి శీచిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు. వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిందని, ఉదయం నుంచే భగ్గుమనే ఎండలు, వేడి గాలులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు న్నాయని తెలిపారు. ముఖ్యంగా మధ్యా హ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. అనివార్య పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలకు టోపీ, గొడుగు ఉపయోగించడంతో పాటు పలుచని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఎండల ప్రభావం తగ్గించేందుకు తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని పేర్కొన్నారు. వడదెబ్బ లక్ష ణాలు కనిపించిన వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలని కోరిన ఆమె, చిన్నపిల్లలు, వృద్ధు లు, బయట పనులు చేసే కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే వడదెబ్బ వంటి ప్రమాదాలను నివారించవచ్చని సమ్మె గౌడ్ అన్నారు.

## 14వ రోజు కు చేరిన సెంట్రింగ్ యూనియన్ సమ్మె




**వార్తాప్రతిక గండిపేట్:** ఆరంమైసమ్మ సెంట్రింగ్ యూనియన్ సమ్మె 14వ రోజుకు విజయవంతంగా పూర్తి చేశారని సెంట్రింగ్ మేస్త్రిలను ఉద్దేశించి ఆరం మైసమ్మ సెంట్రింగ్ యూనియన్ ప్రెసిడెంట్ తలారి పెంటయ్య మాట్లాడారు సెంట్రింగ్ సమ్మెలో భాగంగా గంధంగూడా కట్ట మైసమ్మ దగ్గర కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సెంట్రింగ్ మేస్త్రిలు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపును త్వరగా పూర్తి చేయాలి

**జనగామ జిల్లా,** జనగామ జిల్లా ఘనపూర్ (స్టేషన్)లో ఉన్న (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ గారి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారు అన్నారు. మంగళవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్)లో ఉన్న (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రం, నమిలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం, అలాగే జఫర్గడ్ మండలంలోని కూనూరు గ్రామంలో గల పీఏసీఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారు సందర్శించి, రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోళ్లు చేపట్టాలి అని, హమాలీలను పెంచి లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి అని, టోకెన్ల వారీగా కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి అని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు, ట్రక్ షీట్, ఓపీఎంఎస్ నమోదులను పరిశీలించారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం

**హైదరాబాద్, :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర చివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి అధ్యక్షతన మంగళవారం క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది."ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణతో పాటు "ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా" పథకం అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు సమావేశంలో పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.

ప్రజా పాలన – ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జూన్ 2వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాల రూపకల్పన, అమలు విధానం, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రతి పేద కుటుంబానికి భరోసా కల్పించే దిశగా "ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సి.వి. ఆనంద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలిగా గుంటోజు పావని

**ములుగు జిల్లా :**అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర మహిళ కమిటీ ఉపాధ్యక్షులుగా శ్రీమతి గుంటోజు పావని నిరంజన్ చారి గారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమతి గుంటోజు పావని నిరంజన్ చారి గారు ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి సహాయ సహకారాలు అందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు.

# గులాబీ జెండా... తెలంగాణ ప్రజలకు కొండంత అండా
### : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**గాజుల రామారం:** 125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లో మాజీ వార్డ్ మెంబర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఎం.డి.మసూద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గారి చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గులాబీ జెండా... తెలంగాణ ప్రజలకు కొండంత అండా అని, తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి చక్కటి వేదిక పార్టీ కార్యాలయాలు అని అన్నారు. అంతక ముందు పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జెండా ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.



# బెల్లి లలితను అగ్రవర్ణాలే హత్య చేశాయి

- బెల్లి లలిత వర్ధంతి సభకు హాజరైన టీఆర్పీ నాయకులు..
- సామాజిక తెలంగాణ ను సాధించడమే బెల్లి లలితకు నిజమైన నివాళి.
- టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్ యాదవ్.
- ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్.



**యాదాద్రి భువనగిరి జిల్లా, :**తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమాలకు తన గొంతుకతో ప్రాణం పోసిన సబ్బండ వర్గాల సాంస్కృతిక సారథి, తెలంగాణ గానకోకిల బెల్లి లలితక్క వర్ధంతి వేడుకలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. లలితక్క చిత్రపటానికి పూలమా లలు వేసి, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. అనంతరం భువనగిరి పట్టణంలోని ప్రైవేట్ హోటల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీ కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఎలుగెత్తి చాటిన వారందరినీ అగ్రవర్ణాలు హత్య చేశారని ఆరోపించారు.. బెల్లి లలిత హత్య వెనకాల కూడా ఈ అగ్రవర్ణాలే ఉన్నాయని అన్నారు భువనగిరి పరిసర ప్రాంతాల్లోని అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణలో అట్టడుగు వర్గాలకు అధికారాన్ని అందించే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పురుడు పోసుకుందన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ, నాటి పాలకుల అరాచకాలపై, భూస్వామ్య శక్తులపై నిప్పులు చెరిగారు.ఒక బెల్లి లలితని హత్య చేస్తే తెలంగాణ ఉద్యమ పాట ఆగిపోతుందని భ్రమపడ్డ నాటి అరాచక పాలకులు, హంతక ముఠాలు ఇవాళ కాలగర్భంలో కలిసిపోయాయని అన్నారు.కానీ లలితక్క పాడిన ప్రతి పాట కోట్ల మంది బహుజనుల గుండెల్లో విప్లవ జ్వాలగా ఎగసిపడుతోందని తెలిపారు..ఆమె శరీరాన్ని 17 ముక్కలుగా చేసిన భయపడకుండా, వేలాది మంది ఉద్యమకారులు పుట్టుకొచ్చి తెలంగాణ జెండా ఎత్తారు" అని అన్నారు.

లలితక్క కలలుగన్న సామాజిక తెలంగాణ, సబ్బండ వర్గాల రాజ్యాధికారం సాధించే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ విశ్రమించదని, బహుజనుల హక్కులను కాలరాస్తున్న ద్రోహుల గుండెల్లో నిద్రపోతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మహిళా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నేతలు, జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

- పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ఖమ్మం జిల్లా,** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు స్పష్టం చేశారు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, పంట దిగుబడుల్లో నేల ఆరో గ్యం కీలకపాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు భూసార ఆరోగ్య పరిరక్షణ, రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను అందిస్తోందని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా అశ్వారా వుపేట నియోజకవర్గం, దమ్మపేట మండల హెడ్క్వార్టర్స్లో వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై, ఆయన చేతుల మీదుగా రైతులకు రాయితీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా భూసార ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ఎంతో దోహదపడతా యన్నారు. రైతులందరూ భూసార పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం అందిస్తున్న 50 శాతం సబ్సిడీని ఉపయోగించుకుని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికా రులు రైతులకు ఈ పచ్చిరొట్ట విత్తనాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించి, విత్తనాల పంపిణీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు అధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్ లో మరో కొత్త జిసిసి కేంద్రం

- ముందుకొచ్చిన రీజెనరాన్
- అత్యున్నత స్థాయి మౌలిక సదుపాయాలు



**హైదరాబాద్,** ప్రతిభావంతులతో కూడి ట్యాలెంట్ పూల్ అందుబాటులో ఉండటం వల్ల ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు తమ గ్లోబల్ సామర్థ్య కేంద్రాల (జిసిసి) ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంపిక చేసుకుంటున్నాయని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. జిసిసిల రాకతో మన ఐటి ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆయన అన్నారు. న్యూయార్క్ లోని ట్యారిటౌన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బయోటెక్ దిగ్గజం రీజెనరాన్ అమెరికా వెలుపల మొదటి జిసిసిని ఏర్పాటు చేయడానికి తెలంగాణా రాష్ట్రాన్ని ఎంపిక చేసుకోవడం మన ప్రతిష్ఠను మరింత పెంచుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేసారు. రీజనరాన్ సీనియర్ వైస్ ప్రెసిడెండ్ బ్యారీ కోవల్ ఆధ్వర్యంలో ఓ ప్రతినిధి బృందం మంగళవారం నాడు డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయింది. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో జిసిసి ఏర్పాటుకు సంబంధించి బ్యారీ కోవల్. తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్ లు అవగాహన పత్రాల (ఎంఓయు)ను మార్చుకున్నారు. అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ రెజెనరాన్కు ఐర్లాండ్, యూకే, జర్మనీ, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో కార్యాలయాలు, ఉత్పత్తి కేంద్రాలు ఉన్నప్పటికీ, హైదరాబాద్లో ఏర్పాటు చేయనున్నజిసిసి ప్రత్యేకమైన గ్లోబల్ హబ్గా పనిచేస్తుందని తెలిపారు.. ఇది ప్రపంచవ్యాప్తంగా సంస్థ కార్యకలాపాలను సమన్వయం చేస్తూ క్లినికల్ ట్రయల్స్ నిర్వహణ, అధునాతన డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంజినీరింగ్, కమర్షియల్ అనలిటిక్స్ వంటి అత్యున్నత స్థాయి డిజిటల్ సేవలను అందిస్తుందని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్లో దాదాపు 450 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు పనిచేస్తుండగా, మరిన్ని అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయని శ్రీధర్ బాబు తెలిపారు. జిసిసి ల కేంద్రంగా ముంబయి, ఢిల్లీ, చెన్నైలను అధిగమించి హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచిందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, డిజిటల్ టెక్నాలజీల రంగాల్లో ఉన్న బలమైన ఎకోసిస్టం ప్రపంచ కంపెనీలను ఆకర్షిస్తోందన్నారు. ఈ సమావేశంలో రెజెనెరాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బ్యారి కోవాల్, రెజెనెరాన్ జీసీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ ఓనాట్, సంస్థ ప్రతినిధులు, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్ట్ అగ్రనేత నరహరి లొంగుబాటు

## రూ.45 లక్షలు రివార్డు అందజేసిన తెలంగాణ డీజీపీ




హైదరాబాద్ :మావోయిస్ట్‌లకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేత, మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ సంతోష్, ఆయన భార్య ధనమ్మ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మే 12న నరహరి దంపతులు లొంగిపోయినట్లు తెలంగా ణ డీజీపీ సీవీ ఆనంద్ మంగళవారం ప్రకటిం చారు.దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలి స్తామని శపథం చేసిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం.. భారీ ఎత్తున ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టింది. దీంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఝార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ల్లోని మావోయిస్ట్‌ల శిబిరాలు దాదాపు నేలమట్టమయ్యాయి. మావోలకు పెట్టని కోటల్లా ఉన్న బస్తర్ అడవుల్లోనూ వారి ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. రెండేళ్ల నుంచి జరుగు తోన్న వరుస ఎన్‌కౌంటర్‌లలో భారీ ఎత్తున మావోలు ప్రాణాలు కోల్పోగా.. వందల మంది లొంగిపోయారు. గత 45 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ మావోయిస్ట్ పార్టీలో కీలక పాత్ర పోషించారు. జనజీవన స్రవంతిలో చేరిన నరహరి, ధనమ్మలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున నరహరికి రూ.25 లక్షలు, ధనమ్మకు రూ.20 లక్షల చెక్‌ను డీజీపీ అందజేశారు. తెలంగాణకు చెందిన నరహరి, ఝార్ఖండ్‌కు చెందిన ఆయన భార్య ధనమ్మ లొంగుబాటుకు సం బంధించి గత కొద్ది రోజు లుగా ప్రచారం జరుగు తోంది. కానీ, ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి అధికా రిక ప్రకటన వెలువరి ంచలేదు. తాజాగా, దీనిని ధ్రువీకరించిన పోలీసులు.. వారిని మీడియా ముందుకు తీసుకొచ్చారు. నరహరి స్వస్థలం పాత వరంగల్ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామం. వరంగల్ ఎల్‌బీ కాలేజ్‌లో 1982లో డిగ్రీ చదువుతోన్న సమయంలోనే ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉంది. లొంగుబాటుకు ముందు ఆయన బిహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ ఇంఛార్జిగా, ఈస్ట్ రీజినల్ బ్యూరో (ఈఆర్‌బీ) ఇంఛార్జిగా, ఝార్ఖండ్ టెక్నికల్ డివిజన్ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. ఏపీలో గుంటూరుకు చెందిన పూనం ప్రస్తుతం రీజినల్ కమిటీ మెంబర్ హోదాలో ఉన్నట్లు సమాచారం.మావోయిస్ట్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక వేదికగా పరిగణించే కేంద్ర కమిటీ కొన్నేళ్లుగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో మావోల కంచుకో టలు బద్దలయ్యాయి. వరుస ఎన్‌కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లతో నక్సల్ సంఖ్య తగ్గిపో యింది. ఇప్పటికే పలువురు ముఖ్య నాయకులు ఎన్‌కౌంటర్లలో చనిపోగా, మరికొందరు లొంగిపోతున్నారు. ప్రస్తుతం నరహరి లొంగు బాటుతో కేంద్ర కమిటీలోని అత్యంత కీలక నేతలు మిసిర్ బెస్రా, గణపతి మాత్రమే మిగిలి నట్లు భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా, 45 మంది నాయకులే అజ్ఞాతంలో ఉన్నారు.

# బీఆర్ఎస్ కోసమే బీజేపీ రైతు యాత్ర:



హైదరాబాద్, మే 26: బీజేపీ నాయకులు చేపట్టిన రైతు యాత్రపై ప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. (మంగళవారం) సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన మీడియా తో మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు చేసేది దద్దమ్మల యాత్ర అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ నాయకులు డ్రామా చేస్తున్నారని.. యాత్రలు చేసే వాళ్లు వస్తుం టారు, పోతుంటారని అన్నారు. బీఆర్ఎస్ చేసిన దుర్మార్గాల వల్లే ఈ సమస్యలు తలెత్తా యని విమర్శించారు. బీఆర్ఎస్ కోసమే వాళ్ల బీ-టీమ్ బీజేపీ రైతు యాత్ర చేస్తోందని వేముల వీరేశం ఆరోపించారు.'మీ ప్రోగ్రెస్ కార్డులో మోదీ అటెండెన్స్ కోసమే బీజేపీ ఈ యాత్ర చేస్తోంది' అని ప్రభుత్వ విప్ వ్యాఖ్యానించారు. ధాన్యాన్ని ప్రధాని మోదీతో కొనిస్తామని బీజేపీ నేతలు చెప్పాలని.. ప్రతి గింజను కొనమని ప్రధానిని ఒప్పించాలని సవాల్ విసిరారు. దేశంలో చేతకాని ప్రభుత్వం ఉందని.. ఏమీ చేయలేని బీజేపీ నేతలు పనీపాట లేక యాత్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతు వ్యతిరేక పార్టీ బీజేపీ అని అన్నారు. రైతులకు వచ్చిన ఇబ్బందులకు కారణం మేమే అని బీజేపీ నేతలు చెప్పాలన్నారు. రైతుల దగ్గరికి వెళ్లిన బీజేపీ నేతలు.. వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎలాంటి ఇబ్బంది ఉండదని.. రైతులు పండించిన చివరి గింజ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొంటుందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం స్పష్టం చేశారు.

# డ్రగ్స్ కేసులో కీలక మలుపు.. సిట్ ముందు హాజరైన అభిషేక్ సింగ్, రాకేశ్‌వర్మ




హైదరాబాద్, మే 26 : బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజు గుల రోహిత్ రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు డ్రగ్స్ సరఫరాకు సంబంధించిన మూడు ప్రధాన మార్గాలను గుర్తించారు. ఈ వ్యవహారంలో పలువురు డ్రగ్స్ సప్లయర్లు కూడా ఉన్నారని సిట్ అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న అభిషేక్ సింగ్, రాకేశ్ వర్మలను ఇటీవల సిట్ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరిద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి కొన్ని రోజుల పాటు సిట్ విచారణ నుంచి ఉపశమనం పొందారు. అనంతరం, హైకోర్టు ఆదేశాల మేరకు సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.పరారీ లో క్లింటన్.పోలీసుల విచారణ సందర్భంగా రాకేశ్ వర్మ ) గత డిసెంబర్‌లో ముంబైకి చెందిన మజార్ అనే వ్యక్తి నుంచి కొకైన్ కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. అనంత రం ఆ డ్రగ్స్‌ను కౌశిక్ రవికి అందించినట్లు సిట్‌కు తెలిపాడు. బహదూర్‌పురాలో బ్యాటరీ వ్యాపారం నిర్వహిస్తున్న రాకేశ్ వర్మకు, ఇంటీరియర్ వర్క్స్ కారణంగా అభిషేక్ సింగ్‌తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఫాంహౌస్ పార్టీకి ముందు అభిషేక్ సింగ్‌కు ఒక డ్రగ్స్ పార్సిల్ అందజేసినట్లు కూడా రాకేశ్‌వర్మ పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. మరోవైపు గోవా నుంచి ఎండీఎంఏ డ్రగ్స్ సరఫరా చేసినట్లు అనుమానిస్తున్న క్లింటన్ అనే వ్యక్తి ఇంకా పరారీలోనే ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# స్క్రీన్‌షాట్ చూసి నమ్మకండి.. బక్రీద్ వేళ హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు



హైదరాబాద్ :ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ సమీపిస్తున్న తరుణంలో భాగ్యనగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకల సంతలు కొనుగోలుదారులు, విక్రయదా రుల రద్దీతో ఎంతో సందడిగా మారాయి. అయితే ఈ పండుగ హడావుడిని కొందరు సైబర్ కేటుగాళ్లుబక్రీద్ పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని గొర్రెలు, మేకల వ్యాపారులను డిజిటల్ చెల్లింపుల పేరిట మోసాలు జరుగుతు న్నాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. కంచన్‌బాగ్, రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఫేక్ ఫోన్‌పే యాప్‌ల ద్వారా వ్యాపారులకు డబ్బులు పంపిన ట్లు స్క్రీన్లు చూపించి రూ.1.16 లక్షల విలువైన జీవాలను కేటుగాళ్లు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. కొనుగోలుదారుల మొబైల్ స్క్రీన్లు నమ్మకుండా.. స్వంత ఖాతాల్లో నగదు జమ అయిందో లేదో చూసుకున్నాకే జీవాలను అప్పగించాలని సీపీ సూచించారు. తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఆన్‌లైన్, డిజిటల్ చెల్లిం పుల పేరిట అమాయక, నిరక్షరాస్యులైన జీవాల వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని సరికొత్త మోసాలకు తెరలేపుతున్నారు. ముఖ్యంగా ఒరిజినల్ యాప్‌లను పోలి ఉండే ఫేక్ ఫోన్‌పే వంటి నకిలీ మొబైల్ అప్లికేషన్లను సృష్టించి వ్యాపారులకు నగదు సక్సెస్‌ఫుల్‌గా బదిలీ అయినట్లు స్క్రీన్‌పై నకిలీ యానిమేషన్ చూపిస్తూ నమ్మిస్తున్నారు. సంతల్లో ఉండే విపరీతమైన రద్దీ, గందరగోళాన్ని ఆసరాగా చేసుకుని, తమ బ్యాంక్ ఖాతాల్లోకి నిజంగానే డబ్బులు జమ అయ్యాయో లేదో సరిచూసుకోని అమాయక వ్యాపారులకు ఈ కేటుగాళ్లు దారుణంగా టోకరా వేస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ కమిషనరే ట్ కంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి రెండు మోసాలు వెలుగులోకి వచ్చినట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ట్విట్టర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. కంచన్‌బాగ్ ప్రాంతంలో ఆరుగురు వ్యక్తులు మూడు బైక్‌లపై వచ్చి ఒక వ్యాపారితో బేరం కుదుర్చుకుని రూ. 68 వేలు చెల్లించినట్లు నకిలీ యాప్ ద్వారా స్క్రీన్ చూపి ంచి జీవాలను తీసుకెళ్లిపోయారని తెలిపారు. అదేవిధంగా రాజేంద్రనగర్‌లోనూ నలుగురు వ్యక్తులు రూ. 48 వేల విలువైన గొర్రెలను కొనుగోలు చేసి ఇదే తరహాలో నకిలీ పేమెంట్ యాప్‌తో మోసగించినట్లు చెప్పారు. బాధితులు ఆలస్యం గా తమ బ్యాంక్ ఖాతాలను తనిఖీ చేసుకోగా, పైసలు జమ కాలేదని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో గొర్రెలు, మేకల విక్రయదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా నగదు పంపినప్పుడు, కేవలం కొనుగోలుదారుడి ఫోన్‌లో కనిపించే స్క్రీన్ షాట్‌ను లేదా పేమెంట్ సక్సెస్ అనే మెసేజ్‌ను చూసి నమ్మవద్దని సూచించారు. మీ స్వంత మొబైల్‌కు వచ్చే బ్యాంక్ అధికారిక ఎస్ఎమ్ఎస్ చూసుకోవాలని లేదా నేరుగా బ్యాంకింగ్ యాప్ తెరిచి బ్యాలెన్స్ పెరిగిందో లేదో స్వయంగా నిర్ధారించుకున్న తర్వాతే జీవాలను అప్పగించాలన్నారు. వీలైనంత వరకు పెద్ద మొత్తంలో లావాదేవీలు చేసేటప్పుడు నగదు రూపంలో తీసుకోవడమే ఉత్తమమని అంటున్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా మోసం చేయడానికి ప్రయత్నించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

# డీజిల్ ధరలు పైపైకి.. బస్సు ఛార్జీల పెంపు.. టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ




హైదరాబాద్ :అంతర్జాతీయంగా చోటుచేసుకుంట ున్న పరి ణామాల కారణంగా గ్లోబల్ మార్కెట్లో ఇంధన ధరలు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుత ున్నాయి. ఈ ప్రభావంతో దేశీయంగా డీజిల్ ధరలు భారీగా పెరుగుతున్నప్పటికీ.. ఆ భారా న్ని రాష్ట్ర ప్రజలపై మోపకూడదని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత తరుణంలో బస్సు ఛార్జీలను పెంచే ఆలోచన ఏదీ సంస్థకు లేదని టీజీఎస ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రస్తుతానికి టికెట్ ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబో వని.. పాత ఛార్జీల తోనే బస్సులు నడపనున్నట్లు అధికారులు వెల్లడి స్తున్నారు. అయితే, భవిష్యత్తులో అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడి ఇంధన ధరలు ఒక చోట స్థిరపడిన తర్వాత.. అప్పటి పరిస్థితులను బట్టి ఛార్జీల సవరణపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇంధన ధరల పెంపుదల టీజీఎస్ఆర్టీసీ అంతర్గత ఆర్థిక పరిస్థితిపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. సంస్థ అం తర్గత గణాంకాల ప్రకారం.. లీటర్ డీజిల్ ధర కేవలం ఒక్క రూపాయి పెరిగినా.. ప్రస్తుతం దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. 10 రోజుల వ్యవధిలోనే నాలుగు సార్లు ధరలు పెంచారు. అంతర్జాతీయ మార్కెట్లో డీజిల్ ధర పెరిగినప్ప టికీ ప్రయాణికులపై భారం వేయకూడదని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ప్రస్తుతానికి బస్సు ఛార్జీలను పెంచే ఆలోచన లేదని సంస్థ ఎండీ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు. రోజుకు 6 లక్షల లీటర్ల డీజిల్ వినియోగించే ఆర్టీసీపై ఈ ధరల పెంపు వల్ల రోజుకు రూ. 36 లక్షలు, నెలకు రూ. 10 కోట్లకు పైగా అదనపు ఆర్థిక భారం పడుతోంది. అయినప్పటికీ, సామాన్య ప్రజల ప్రయోజనార్థం ఈ భారాన్ని సంస్థే స్వయంగా భరిస్తూ పాత ఛార్జీలనే కొనసాగిస్తోంది.సంస్థకు నెలకు అదనంగా రూ. 1 కోటి 28 లక్షల అదనపు భారం పడుతుంది. ప్రస్తుత అంతరా ్జతీయ సంక్షోభం వల్ల ఇప్పటివరకు లీటరుపై ఏకంగా రూ. 6 వరకు ధర పెరిగింది. ఈ లెక్కన సంస్థపై ప్రతి నెలా కనీసం రూ. 7.68 కోట్ల ఆర్థిక భారం పడాల్సి ఉంది. ప్రస్తుతం టీజీఎస్ఆర్టీసీ పరిధిలో మొత్తం 10,130 బస్సులు నడుస్తుండగా.. వీటన్నింటికీ కలిపి ప్రతి రోజు సుమారు 6 లక్షల లీటర్ల డీజిల్ విని యోగమవుతోంది. ఈ లెక్కన సంస్థకు నెలకు దాదాపు 1.80 కోట్ల లీటర్ల డీజిల్ అవసరమవుతుందని అంచనా. రోజువారీగా జరిగే 6 లక్షల లీటర్ల డీజిల్ వినియోగానికి పెరిగిన రూ. 6 చొప్పున లెక్కిస్తే సంస్థపై రోజుకు రూ. 36 లక్షల అదనపు భారం పడుతోంది. ఈ విధంగా నెలవారీ సగటు వినియోగం 1.80 కోట్ల లీటర్లపై లెక్కిస్తే.. ఆర్టీసీపై నెలకు రూ. 10 కోట్లకు పైగా అదనపు భారం పడనుంది. ఒకవేళ రద్దీ పెరిగి నెలవారీ గరిష్ట వినియోగం 2 కోట్ల లీటర్ల పరిమితిని తాకితే.. ఈ ఆర్థిక భారం నెలకు ఏకంగా రూ. 12 కోట్ల మార్కును చేరుకునే ప్రమాదం ఉంది. రోజుకు రూ. 36 లక్షల పైచిలుకు వస్తున్న ఈ భారీ నష్టాన్ని సామాన్య ప్రయాణికులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో సంస్థే స్వయంగా భరిస్తోంది. ధరల సంక్షోభంలోనూ ఛార్జీలను స్థిరంగా ఉంచాలని ఆర్టీసీ యాజమా న్యం తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి, ప్రజలకు పెద్ద ఉపశమనంగా మారింది.

# ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



జగిత్యాల: జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు నిరసనగా ధర్నా చేస్తుండగా.. పెట్రోల్, డీజిల్ రేట్ల గురించి తర్వాత ఆందోళన చేయొచ్చు కానీ.. ముందు వడ్లు కొనండి అని చెప్పినందుకు జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల నుండి తొలగించారని తెలిసిందే.ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌కు బీఆర్ఎస్ మద్దతుగా నిలిచింది. జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల నుండి తొలగించారని తెలిసిందే. ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌కు బీఆర్ఎస్ మద్దతుగా నిలిచింది. జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే ఆర్ఎం ఆఫీసు ముందు బైఠాయి స్తామని హెచ్చరించారు.మా ప్రభుత్వంలో మా మీద అనేక మంది విమర్శలు చేశారు, కానీ ఎవరిని ఇలా ఇబ్బంది పెట్టలేదని.. రైతుల సమస్యల గురించి ప్రశ్నిస్తే కూడా ఇంత కఠిన చర్యలు తీసుకుంటారా..? అని ప్రశ్నించారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌కు ఇచ్చిన రిమూవల్ లెటర్ వెనక్కి తీసుకునే వరకు రీజినల్ మేనేజర్ ఆఫీసు ముందు బైఠాయిస్తామన్నారు ఎమ్మెల్యే గంగుల కమలాకర్.మనం ఆ డ్రైవర్‌కు అండగా ఉండాలని ఎమ్మెల్యే గంగుల పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒకవేళ సాయంత్రం వరకు కూడా డ్రైవర్ అశోక్‌ను మళ్లీ విధుల్లోకి తీసుకోకపోతే రేపు వంద శాతం జగిత్యాలకు పోతం కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన




చుంచుపల్లి, మే 26 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీల ో షీ టీం, ఏహెచ్‌టీయూ, భరోసా ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అది కారులు బాల్య వివాహ నిరోధక చట్టం గురించి ప్రజలకు వివరించారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. అలాగే చదువుతో కలిగే ప్రయోజనా లు, బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి స్వయ ం సమృద్ధి సాధించాల్సిన అవసరాన్ని వివరిం చారు. ఎక్కడైనా బాల్యవివా హాలు జరుగు తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే అధికా రులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర ంగా షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ మరియు చైల్డ్ లైన్ 1098 నంబర్లను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# హైదరాబాద్ కొంపల్లిలో అమానుష ఘటన



హైదరాబాద్: మహానగరంలో వరుసగా జరు గుతున్న చైన్ స్నాచింగ్ ఘటనలు నగర ప్రజ లను, ముఖ్యంగా ఒంటరి మహిళలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని కొంపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో ఒక మహిళపై దుండగుడు దారుణంగా దాడి చేసి ఆమె మెడలోని బంగారు గొలుసును దొంగిలించడానికి ప్రయత్నించిన ఉదంతం తీవ్ర కలకలం రేపింది. కొంపల్లి జయభేరి కాలనీలో ఒక మహిళ సొంతంగా ఆయిల్ షాప్ నిర్వహిస్తోంది. ఎప్పటిలాగే సోమవారం ఆమె తన షాపులో ఒంటరిగా ఉన్న సమయంలో.. ఒక గుర్తుతెలియని యువకుడు కస్టమర్ రూపంలో నూనె కొనే నెపంతో లోపలికి ప్రవేశించాడు. షాపులో, చుట్టుపక్కల ప్రాంతం లో ఎవరూ లేరనే విషయాన్ని గమనించిన యువకుడు అకస్మాతుగా ఆమెపై దాడికి తెగబడ్డాడు.షాపు కౌంటర్ లోపలికి చొరబడిన ఆ దుండగుడు.. మహిళను కిందకు నెట్టేసి ఆమె ముఖంపై, తలపై విచక్షణారహితంగా పిడిగుద్దులతో తీవ్రంగా గాయపరిచాడు. అనంతరం మెడలో ఉన్న బంగారు గొలుసును తెంపుకుని పారిపోవడానికి ప్రయత్నించాడు. ఊహించని ఈ దాడితో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన సదరు మహిళా యజమానురాలు ఏమాత్రం ధైర్యం కోల్పోకుండా.. ప్రాణ రక్షణ కోసం గట్టిగా కేకలు వేసింది.మహిళ అరుపులు విన్న వెంటనే అప్రమత్తమైన జయభేరి కాలనీ స్థానికులు క్షణాల వ్యవధిలో ఆయిల్ షాపు వద్దకు చేరుకున్నారు. గొలుసు దొంగిలించి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న ఆ దొంగను చుట్టుముట్టి చాకచక్యంగా పట్టుకున్నారు. మహిళపై అంత దారుణంగా దాడి చేసినందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చితకబాదారు. అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. కాగా, ఈ హృదయవి దారక దాడికి సంబంధించిన పూర్తి దృశ్యాలు దుకాణంలో అమర్చిన సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు అయ్యాయి.ఒంటరి మహిళపై ఒక యువకుడు ఇంతటి విచక్షణారహితంగా దాడికి తెగబడటం చూసి నెటిజన్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర కలవరపాటుకు గురి చేసేలా ఉన్న ఈ సీసీటీవీ విజువల్స్ ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విపరీతంగా వైరల్ అవు తున్నాయి. దాడికి పాల్పడిన దొంగపై తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

## ఢిల్లీలో 'అప్పాపన్' పుస్తకావిష్కరణ.. హాజరైన మంత్రి లోకేశ్



**ఢిల్లీ, మే 26 :** ఢిల్లీలో జరిగిన 'అప్పాపన్ మై ఎక్స్‌పీరియెన్సెస్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభి వృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ (రచించిన ఈ పుస్తకం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో (తనకు ఉన్న అనుబంధం, అనుభవాల ఆధారంగా రూపొందించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆవరణలో (మంగళవారం) ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై 'అప్పాపన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నాయకులు, పలువురు సాహితీ ప్రముకులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా పలువురు జాతీయ నాయకులతో సమావేశమై శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వం, వ్యక్తిత్వం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధంపై శివరాజ్ సింగ్ చౌహాన్ తన అనుభవాలను ఈ పుస్తకంలో వివరించినట్లు కార్యక్రమంలో ప్రసంగించిన నేతలు చెప్పారు.

## 'అక్కడ మన పిల్లలకు స్నానం చేయించగలమా' - అధికారులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం

**తూర్పుగోదావరి:** గోదావరి నదిలో కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగారు. రెండో రోజు పర్య టనలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలి ంచారు. ఉదయాన్నే వెంకట నగరం ప్రాంతం నుంచి గోదావరి మధ్యన ఉన్న లాగూన్స్ (మడుగులు) వరకు బోటులో వెళ్లి తనిఖీ చేశారు. పేపర్ మిల్స్ యాజమాన్యం తూర్పులంకలోని ప్రత్యేక మడుగుల్లో కాలుష్యకారక నీటిని విడిచిపె డుతున్న వైనాన్ని పరిశీలించారు. ఏ మేరకు శుద్ధి చేసి అక్కడ విడిచి పెడతారు? ఆ ప్రాంత జలాల్లో ఉన్న కాలుష్యం ఎంత అన్న విషయా లను ప్రత్యక్షంగా వెళ్లి తెలుసుకున్నారు. మట్టి, నీటి నమూనాలను సేకరించి అక్కడే మొబైల్ కిట్స్ ద్వారా పరీక్షలకు జరిపించారు. కాలుష్య కారకాలు ఉన్నట్లు గుర్తించి, నిబంధనలను పాటించనందున వెంటనే పరిశ్రమకు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మడుగుల్లో గుర్రపు డెక్క పేరుకు పోయిన తీరుపై పీసీబీ అధికారులను పవన్ ప్రశ్నించారు. పరిశ్రమలకు రాయితీలపై భూములు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే కనీసం



పర్యావరణ స్పృహ కూడా లేకపోతే ఎలా అంటూ నిలదీశారు. ఇంత కాలుష్యం విడుదల చేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్క్ ఎందుకు నోటీసులు ఇవ్వలేదని కాలుష్య నియంత్రణ మండలి అధికారులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆ పరిశ్రమ చెల్లించాల్సిన రూ.13 కోట్ల బకాయిలు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని ప్రశ్నించారు. అధికారులపై పవన్ కల్యాణ్ అసహనం : అధికారులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకపోతే ప్రజలకు మేం సమాధానం చెప్పుకోవాలంటూ అధికారులపై పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి నీటినీ నదిలోకి వదిలి అక్కడ మన పిల్లల్ని స్నానం చేయించే సాహసం చేయగలమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల కాలుష్యం విషయంలో కాలుష్య నియంత్రణ నిబంధనలు అందరూ పాటించాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమలు వాటిని పాటించేలా అధికారులు పని చేయాలని, క్షేత్రస్థాయిలో మీకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ముఖ్యమంత్రితో, కేబినెట్?లో మాట్లాడి పరిష్కరిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గోదావరిలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు : గోదావరి లో కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పవన్‌కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. సాస్కి నిధులతో చేపట్టిన రోడ్ల పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రం నుంచి ఏ ప్రాజెక్టులకు నిధులు తీసుకురావచ్చో ప్రతిపాదనలు అడిగారు. రాజమహేంద్రవరం సమీపంలో దోబీఘాట్ కోసం మాడ్యులార్ ట్రీట్‌మెంట్‌ను నిర్మించాలని ఆదేశించారు. కాలుష్య నివారణ చర్యల కోసం రూ.100 కోట్లు పీసీబీకి ఇవ్వాలని పవన్ కోరారు. రూ.100 కోట్లతో గోదావరిలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలకు ఆదేశించారు. రాజమహేంద్రవరం సమీపంలోని కాతేరును వీఐపీ ఘాట్‌గా సిద్ధం చేయాలన్నారు. మునికూడలిని మోడల్ పుష్కరఘాట్‌గా సిద్ధం చేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ నిధులతో జూన్ 25లోపు మోడల్ ఘాట్ సిద్ధం చేయాలన్నారు. ప్లాస్టిక్ స్థానంలో బయోడిగ్రే డబుల్ వస్తువులు వినియోగించాలని అధికారు లకు పవన్ కల్యాణ్ ఆదేశించారు."పర్యావరణ పరిరక్షణ, అఖండ గోదావరి ప్రాజెక్టులో కీలకం. కాలుష్య రహితం చేయడం నా బాధ్యత. పది కోట్లమంది రానున్న దృష్ట్యా ఉదాసీనతగా వ్యవహరిస్తే ప్రజలు నన్ను క్షమించరు. ఏలూరులో నీటి కాలుష్యంతో ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తే చెడ్డపేరు వచ్చేది కూటమి ప్రభుత్వానికే. ఆంధ్రా పేపర్ మిల్లు ప్రభుత్వానికి రూ.13 కోట్లు బకాయిలు ఉన్నా చెల్లించలేదు. బకాయిలు చెల్లించి పరిశ్రమలు బాధ్యతగా వ్యవహరించాలి. మురుగునీరు కలిస్తే పుణ్యం కాదు, రోగాలు మాత్రం కచి తంగా వస్తాయి. గోదావరి నది కాలుష్య ంతో విలవిల్లాడుతోంది. పుష్కరాల నాటికి గోదావరిని కాలుష్య రహితంగా చేయడమే లక్ష్యం".

## ఎబోలా వైరస్ ఎఫెక్ట్ - విజయవాడ విమానాశ్రయంలో స్క్రీనింగ్ పరీక్షలు

**విజయవాడ:** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ కేసులు, మర ణాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. అందులో భాగంగా నేడు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వైరస్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కేంద్ర పౌర విమానయానశాఖ ఆదేశాల మేరకు విదేశీ ప్రయాణికులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నేడు (మంగళవారం) ఉదయం సింగపూర్ నుంచి తరలివచ్చిన ప్రయాణికులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఆరోగ్య సిబ్బంది ఎబోలా వైరస్ పరీక్షలు చేపట్టారు. తొలిరోజు మొత్తం 185 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య అధికారి డాక్టర్ సృజన తెలిపారు. ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల



ఆరోగ్య భద్రత కోసం విమానాశ్రయంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలతో : మరోవైపు ఎబోలా వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు తక్షణమే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ప్రధాన విమానాశ్రయాలపై నిఘా : కాంగో, ఉగాండా, సూడాన్ వంటి ఎబోలా ప్రభావిత ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే ఖచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్ర యాల్లో నిఘా తీవ్రం చేశారు. ప్రత్యేక హెల్ప్ డెస్కులు, స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎబోలా వైరస్ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే లేదా అనుమానం వస్తే, అలాంటి వారిని వెంటనే ప్రత్యేక క్వారంటైన్ కేంద్రాలకు తరలించి వైద్యం అందించను న్నారు. ఏపీలోని ప్రధాన ఓడరేవుల అధికారులు కూడా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారిపై కూడా ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య అధికారులకు మంత్రి సత్యకుమార్ ఇప్పటికే ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎబోలా వైరస్ లక్షణాలు : ఎబోలా వైరస్ గబ్బిలాల నుంచి మనషులకు సోకుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ సోకిన వారిలో కనిపిస్తాయి.

## ఈసారి మహానాడు గిన్నిస్ బుక్ లో ఎక్కబోతోంది

**అమరావతి, మే 26 :** తెలుగుదేశం పార్టీ ఈసారి నిర్వహించే మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కబోతోందని టీడీపీ ఏపీ అధ్య క్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడుతో అనుసంధానం కాబోతున్నాం ని పేర్కొన్నారు. (మంగళవారం) మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివా సరావు మాట్లాడారు. ఇప్పటివరకు 1851 క్లస్టర్లతో సాంకేతికంగా మ్యాపింగ్, అనుస ంధానం పూర్తయిందని తెలిపారు. మిగతా 24 క్లస్టర్లలో నెట్ కవరేజ్ లేకపోవడంతో వారందరిని మండల కేంద్రాలకు తీసుకువచ్చి మహానాడులో పాల్గొనే విధంగా చేస్తున్నామని వివరించారు. రెండు రోజుల్లో 20 తీర్మానాలపై చర్చ..మొత్తం 20 తీర్మానాలు రెండు రోజుల్లో పూర్తిచేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాలపై రెండు రోజుల్లో 65 నుంచి 80 మంది వరకు మాట్లాడుతారని చెప్పారు. మహిళలే కేంద్రంగా ఈసారి మహానాడు జరగనుందని వెల్లడించారు.



రాబోయే రోజుల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు వస్తాయని చెప్పారు. ఏపీలో అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డుపడటం, రాజధాని అమరావతి, పోలవరంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మాట్లాడతామని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలపై కూడా మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కూడా ప్రజలకు బాధ్యత తమపై ఉందని తెలిపారు. మహానా డులో జగన్ అండ్ కో ప్రజా వ్యతిరేక చర్యలపై చర్చించడంతో పాటు తీర్మానం కూడా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ తీర్మానం కూడా ఉంటుందని వివరించారు.

## ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మార్పులు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. వైద్య విద్యా విభాగం డీఎంఈగా డాక్టర్ విష్ణువర్ధన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పదోన్నతి పొందిన 15 మంది ఏడీఎంఈ లకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించింది. ఇక రాష్ట్రంలోని పలు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో కూడా కొత్త నియామకాలు చేపట్టింది. నలుగురు కొత్త ప్రిన్సిపల్స్‌తో పాటు తొమ్మిది మంది కొత్త సూపరింటెండెంట్‌లను ప్రభుత్వం నియమించింది. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రఘునందన్‌ను నియమించగా, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా డాక్టర్ పి. ఉషాకిరణ్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ మార్పులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపినట్లు సమాచారం.

## బాగా పనిచేస్తే ప్రశంసలు - నిర్లక్ష్యం వహిస్తే ఓరియంటేషన్ క్లాసులు

: సాంకేతిక పరిజ్ఞానం అందరికీ పూర్తిగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో నిబంధనల పేరుతో ఫైళ్లను నిలిపివేయడం ఆమోదయోగ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిపాలన వేగాన్ని పెంచే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అధికారుల వైఖరి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పనుల్లో అధికారులు చురుకుగా పని చేయాలని నిర్ణయించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ



చేశారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలకు పరిష్కారం : సేవలు ప్రజలకు మరింత వేగంగా చేరేలా కాలం చెల్లిన ప్రభుత్వ నిబంధనలను సవరించడానికి తక్షణమే ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారు. బాగా పనిచేసే అధికారులను ప్రశంసిస్తామని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఓరియెంటేషన్ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి నియమించిన నోడల్ అధికా రుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏడాదిలోగా రెవెన్యూ సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిందని అయితే ఆ సమయం ఇప్పటికే గడిచిపోయిందని ఆయన అధికారులకు గుర్తు చేశారు. సైబర్ నేరాలను అరిక ట్టడానికి పటిష్టమైన వ్యవస్థ : ముఖ్యంగా కుటుంబ కలహాల కారణంగా నిలిచిపోయిన భూ వివాదాలను మానవతా దృక్పథంతో కౌన్సెలింగ్ అందించడం ద్వారా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కుల ధృవీకరణ పత్రాలు పొందడానికి విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇకపై ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ ధృవీకరణ పత్రాలను వారు నేరుగా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా నిబంధనలు రూపొందించాలని ఆయన ఆదేశించారు.

## బాంబులు లేకుండా మీరు ఏనాడైనా బయటకు వచ్చారా

**కడప, మే 26 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో రాజారెడ్డి అరాచకం సృష్టించారని ధ్వజమెత్తారు. అధికారం కోసం హత్యలు చేసిన చరిత్ర వైఎస్ కుటుంబానిదని ఆరోపించారు. అధికారం కోసం హత్యలు.. ఆధిపత్యం కోసం కుట్రలు చేశారని ఆగ్రహించారు. గనుల కోసం ఎంతోమందిని చంపేశారని ఆక్షేపించారు. (మంగళవారం) కడప టీడీపీ కార్యాలయంలో మీడియాతో రాంగోపాల్‌రెడ్డి మాట్లాడారు. బలవంతంగా మైన్స్‌ను స్వాధీనం చేసుకున్నారని రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. వైఎస్ కుటుంబం ఎన్నో అరాచకాలు చేసింది..వైఎస్ కుటుంబం నెత్తుటి కూడు తింటోందని



రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. 'అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసుల నుంచి తప్పించుకున్నారు. వైఎస్ కుటుంబం ఎన్నో అరాచకాలు చేసింది. ఎదురు తిరిగిన ఎవరినీ వైఎస్ కుటుంబం వదిలిపెట్టలేదు. హత్యలు చేసి.. స్వాతంత్ర్య సమరయో ధులమని చెప్పుకుంటారా?. రాజారెడ్డి బ్రిటిష్ సైన్యం కోసం పనిచేయడం వాస్తవం కాదా..?. అప్పటి మద్రాస్‌లో బాంబు ఘటన తర్వాత రాజారెడ్డి పారిపోయి రాలేదా?. బ్రిటిష్ సైన్యం కోసం పనిచేసి దేశ భక్తులమని చెప్పుకుంటారా?. నరసయ్య హత్య విషయంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని మావోయిస్టులు చంపాలని చూడలేదా?. సచివాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డిపై కాల్పులు జరపలేదా?. దేశ ద్రోహులుగా మీరు పనిచేసింది వాస్తవం కాదా?. అమాయకులను కాదా?. వ్యవస్థలను మ్యానేజ్ చేసింది మీరా? మేమా?. జగన్ ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి.. మనిషిగా మారాలి. మీతో మొదలైన హత్యా రాజకీయాలు.. మీతోనే ముగుస్తాయి' అని రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## ఈసారి 'మహిళా శక్తి' థీమ్‌తో మహానాడు.



**అమరావతి, మే 26:** రాష్ట్ర, దేశ పరిస్థితుల దృష్ట్యా ఈసారి మహానాడును అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. జూమ్ యాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1870 క్లస్టర్లలో ఒకేసారి ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక రికార్డుగా నిలవబోతోందని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'గత 23-24 నెలల పరిపాలనలో యువత కోసం మెగా డీఎస్సీ ద్వారా 17,000 నుంచి 18,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం'..'గ్రూప్ 4, ఎస్ఐ, 5 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. చదువు మధ్యలో ఆపేసిన వారికి.. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి బ్యాంకు సపోర్టుతో రుణాలు అందిస్తున్నాము. ఈసారి మహానాడు 'మహిళా శక్తి' థీమ్ మీద జరుగబోతోంది. దీని ముఖ్య ఉద్దేశం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే. డ్వాక్రా మహిళలకు ఎటువంటి హామీ లేకుండా 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాము'..

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111